క్లుప్తంగా

ఏపీఏలో డీడీఎంఎస్ పర్యటన



రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌లోని ఏపీఏ గనిని వెస్ట్రన్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) విజయ్‌భాస్కర్ శనివారం సందర్శించారు. పనిస్థలాల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయ్ భాస్కర్ ఇదేగనిలో మెకానికల్ ఇంజినీర్‌గా పని చేశారు. 2022లో డీడీఎంఎస్‌గా ఎంపికయ్యారు. తొలిసారి వచ్చిన ఆయనను జీఎం వెంకటేశ్వర్లు, అధికారులు సన్మానించారు. ప్రాజెక్టు ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, మేనేజర్‌లు జనార్దన్, తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ రమేశ్ పాల్గొన్నారు.

కుర్జుకమ్మి భూములకు పట్టాలు ఇవ్వాలి



రామగుండం: కుర్జుకమ్మి భూములకు అసైన్డ్ కాకుండా నేరుగా పట్టాలు పంపిణీ చేయాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ డిమాండ్ చేశారు. అంతర్గాం ప్రెస్‌భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసే అసైన్డ్ పట్టాలు రైతులకు అత్యవసర పరిస్థితుల్లో పనిచేయవని తెలిపారు. కుర్జుకమ్మి సర్వే చేసిన 120 మంది రైతుల పేర్లను పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ప్రతినిధులు ఉరిమెట్ల రాజలింగం, పెంద్రు హన్మాన్‌రెడ్డి, మడ్డి తిరుపతిగౌడ్, బర్పటి శ్రీనివాస్, వాసాల రవీందర్, గుంట బాపు, మేర్గు కుమార్‌గౌడ్, గొర్రె చందు, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

జనక్ ప్రసాద్‌కు టికెట్ ఇవ్వాలి

జ్యోతినగర్(రామగుండం): రామగుండం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసేందుకు ఐఎన్టీయూసీ నాయకుడు జనక్‌ప్రసాద్‌కు యూనియన్ కోటాలో టికెట్ ఇవ్వాలని యూనియన్ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా కోరారు. మేరకు శనివారం న్యూఢిల్లీలోని ఐఎన్టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యూనియన్ కార్యాచరణ తయారు చేస్తోందని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి తారిఖ్ అన్వర్ పాల్గొన్న సమావేశంలో జనక్ ప్రసాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఐఎన్టీయూసీ నాయకులు హాజరయ్యారు.

జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయండి

మంథని: నియోజకవర్గంలోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎలా గుర్తించారో వివరాలు తెలుపుతూ జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు శనివారం కలెక్టర్‌కు పంపిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, మైనార్టీబంధు లబ్ధిదారుల జాబితాలో అనర్హులను ఎంపికన చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.

వృద్ధాప్యం.. అనుకోవద్దు భారం!

కనిపించిన తల్లిదండ్రులే వృద్ధాప్యంలో పిల్లలకు భారమవుతున్నారు. తమ బుజాలపై మోసిన పిల్లలే పెద్దాయ్యాక తల్లిదండ్రులను దూరంగా పెడుతున్నారు. రెక్కలొచ్చిన పక్షుల్లా కన్నవాళ్లను వదిలేసుకుంటున్నారు. అందరూ ఉన్నా అనాథలా మారుతున్న వృద్ధుల్లో చాలా మంది భిక్షాటన చేస్తూ కాలం వెల్లదీస్తుండగా.. మరికొందరు పాడుబడిన భవనాలు, బస్టాపులు, చెట్లకింద, ఆలయాల దగ్గర తలదాచుకుంటున్నారు. ఇలాంటి వారిని వృద్ధాశ్రమాలు చేరదీస్తున్నాయి. ఆకలి తీరుస్తూ.. ఆశ్రయమిస్తున్నాయి. చనిపోతే ఆశ్రమ నిర్వాహకులే కర్మకాండలు పూర్తిచేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం. – సాక్షి, కరీంనగర్ డెస్క్



నేడు వృద్ధుల దినోత్సవం

• మలిసంధ్యలో కన్నవారిని కాపాడుకోవాలి • నిర్లక్ష్యం చేసిన వారికి తప్పదు శిక్ష • పండుటాకుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తొలి కేసు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్లలో 2013లో తొలి కేసు నమోదైంది. చందుర్తి మండలం ఎన్గల్‌కు చెందిన మొహినవ్వ తనను కొడుకు మల్లేశం పట్టించుకోవడం లేదని ఊరిలో పంచాయితీ పెట్టింది. కోపోద్రిక్తుడైన కొడుకు తల్లిపై దాడి చేసి కాలు విరగొట్టాడు. ఈ సంఘటనపై కరీంనగర్ జిల్లా అప్పటి కలెక్టర్ వీరబ్రహ్మయ్య స్పందించి కేసు నమోదు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఇలా మల్లేశంపై ఉమ్మడి జిల్లాలో తొలి కేసు నమోదైంది. అప్పటి సిరిసిల్ల ఆర్డీవో కే.శ్రీనివాస్ తల్లి పోషణకు ప్రతి నెల రూ.1500 ఇవ్వాలని తీర్పునిచ్చారు. తీర్పును ఉల్లంఘిస్తే జైలుశిక్ష అమలయ్యేలా ఆదేశాలు జారీ చేశారు.

భూమి విక్రయానికి తీర్పు

చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన పెరుక నర్సయ్యను ఆయన కొడుకు రాజయ్య పోషించడం లేదని అడిగినందుకు కొడుకు దాడి చేశాడు. ఈ సంఘటనపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. సిరిసిల్ల ఆర్డీవో భిక్షానాయక్ విచారణ చేపట్టి.. నర్సయ్య సంపాదించిన 20 గుంటల భూమి మార్కెట్ ధర ప్రకారం విక్రయించి, ఆ డబ్బులను నర్సయ్య, స్థానిక వీఆర్వో పేరిట బ్యాంక్‌లో జాయింట్ ఖాతా తెరిచి డిపాజిట్ చేసేలా తీర్పునిచ్చారు. ఆ డబ్బుపై వచ్చిన వడ్డీని నర్సయ్యకు వీఆర్వో ప్రతి నెల ఇవ్వాలని ఆదేశించారు.



ఉమ్మడి జిల్లాలో ఆశ్రమాలు.. ఫోన్ నంబర్లు

ఆశ్రమం పేరు	వృద్ధుల సంఖ్య	ఫోన్‌నంబరు
కరీంనగర్‌లో		
వీరబ్రహ్మేంద్ర అనాథాశ్రమం	45	9949914242
వాసవి వృద్ధాశ్రమం	35	7893185545
భవిత వృద్ధాశ్రమం	10	8790395423
స్పందన వృద్ధాశ్రమం	20	9440421366
సాయికృష్ణ ఆశ్రమం	08	8523842420
సిరిసిల్ల		
మండేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమం	18	8790822748
లగిశెట్టి విశ్వనాథం వృద్ధాశ్రమం, తంగళ్లపల్లి	21	9440072172
అమ్మ అనాథ వృద్ధాశ్రమం, ఓబులపూర్	4	9866566926
డే కేర్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట	8	8790822748
మా ఆశ్రమం గంభీరావుపేట	20	9849830698
జగిత్యాల జిల్లా		
శివగాయత్రి ఆశ్రమం	30	95736 10777
శ్రీ గాయత్రి విశ్వకర్మ వృద్ధుల ఆశ్రమం	30	9440070616
పెద్దపల్లి జిల్లా		
శ్రీధర్మశాస్త్ర వృద్ధాశ్రమం		9346503711

మలిసంధ్యలో వెలుగురేఖ

అందరి మధ్య ఒంటిరి గువ్వలవుతున్న ఎందరో వృద్ధులకు సిరిసిల్ల పట్టణ శివారులోని చీటి భూంరావు వృద్ధాశ్రమం అండగా నిలుస్తోంది. వారి కుటుంబ సభ్యుల నుంచి చిల్లిగవ్వ ఆశించకుండా.. మలిసంధ్యలో దిక్కులు చూసే వారిని అక్కున చేర్చుకుని ఆత్మీయతను పంచుతోంది. సిరిసిల్ల శివారులోని రగుడు వద్ద రంగినేని సుజాత మోహన్‌రావు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్‌లోనే చీటి భూంరావు వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు రంగినేని మోహన్‌రావు వారి మామ చీటి భూంరావు పేరుతో వృద్ధాశ్రమాన్ని 2011లో ప్రారంభించారు. ప్రస్తుతం 17 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు.

సకల వసతులు..

వృద్ధాశ్రమంలో 18 గదులున్నాయి. మహిళలకు, వృద్ధులకు వేరు వేరుగా వసతులు కల్పించారు. భార్యాభర్తలుంటే వారికి ఒక్కచోటే రూంలు కేటాయించారు. నిత్యం పిల్లలతో పాటు రెండు పూటలా భోజనం చేస్తూ.. ఒకరితో ఒకరు కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తారు. చేతనైన వారు ఏదైనా వంటకు సాయం చేస్తూ.. ఉంటారు. ఏడేళ్లుగా చీటి భూంరావు ఆశ్రయంలో చాలా మంది ఆశ్రయం పొందారు. ఆశ్రమంలో ఉన్న వారి నుంచి చిల్లిగవ్వ ఆశించడం లేదు.

వృద్ధులకు అండగా శ్రీధర్మశాస్త్ర

గోదావరిఖనిలో అనాథలు, నిరుపేదలకు శ్రీధర్మశాస్త్ర నిత్యన్నదాన వేదిక అండగా నిలుస్తోంది. వందలాది మంది ఆకలి తీరుస్తోంది. కౌటం బాబు 2007లో శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదికను స్థాపించారు. సింగరేణి సంస్థ సహకారంతో గోదావరిఖని తిలక్‌నగర్‌లో 2012లో శ్రీధర్మశాస్త్ర వృద్ధుల సేవా ఆశ్రమాన్ని 30 మంది అనాథ వృద్ధులతో ప్రారంభించారు. ప్రస్తుతం ఇక్కడ 16 మంది వృద్ధులు సేద తీరుతున్నారు.

వయోవృద్ధుల పోషణ చట్టం ఏం చెబుతోంది



వయోవృద్ధుల పోషన సంక్షేమ చట్టం–2007 ప్రకారం తల్లిదండ్రులను ఏ రకంగానైన నిర్లక్ష్యం చేస్తే వారికి మూడు నెలల జైలు, రూ.5వేల జరిమానా విధించే అవకాశం ఉంది. సంతానం లేని వారు తమ ఆస్తులు అనుభవిస్తున్న వారి నుంచి పోషణ ఖర్చులు పొందే హక్కులు కలిగి ఉంటారు. తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేస్తే వారు నేరుగా ఆర్డీవోకు కానీ మీసేవ కేంద్రం ద్వారా కాని ఫిర్యాదు చేయవచ్చు. ప్రిసైడింగ్ అధికారిగా ఆర్డీవో వ్యవహరిస్తారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై సంబంధిత ప్రాంత తహసీల్దార్ క్షేత్రస్థాయిలో విచారణ చేపడతారు. ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ చేస్తారు. న్యాయం జరిగిందని బాధితులు భావిస్తే సమస్య పరిష్కారమవుతుంది. లేదంటే కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విషయంలో బాధితులే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు ఆర్డీవోకు ఫిర్యాదు చేయవచ్చు.

తల్లిదండ్రులను పోషించాల్సిందే..



తల్లిదండ్రులను పిల్లలు పోషించాల్సిందే. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే 2007 వయోవృద్ధుల సంరక్షణచట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం. మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుంటే నోటీసులు ఇచ్చి విచారిస్తాం. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని బట్టి తల్లిదండ్రులకు భత్యం ఇప్పిస్తాం. ఆ చట్టం చాలా కఠినమైంది. కన్నవాళ్లను వారి పిల్లలు బాధ్యతగా పోషించాల్సిందే. – ఎస్.ఆనంద్‌కుమార్, ఆర్డీవో, సిరిసిల్ల

ఒంటరిగా ఉండలేక ఆశ్రమంలో చేరా..



మాది ఇల్లంతకుంట మండలం రేపాక. నా భర్త ఏడాది క్రితం చనిపోయిండు. పనులు చేసుకునేందుకు శరీరం సహకరించ ఊరిలో ఒంటరిగా ఉండలేక ఆశ్రమంలో చేరాను. – రొండ్ల విజయ, ఇల్లంతకుంట

ఎవరూ లేకపోవడంతో ఇక్కడికి వచ్చా..



చాలా రోజుల కింద తమిళనాడు నుంచి ఉపాధి వెతుక్కుంటూ హైదరాబాద్‌కు వచ్చాం. భర్త, నేను ప్రైవేట్ స్కూళ్లలో టీచర్లుగా పనిచేశాం. అనారోగ్యంతో సంవత్సరం క్రితం భర్త చనిపోయాడు. నా ఆరోగ్యం సరిగ్గా లేదు. చూసుకునే వారు ఎవరూ లేకపోవడంతో ఆశ్రమంలో చేరాను. – భారతి, తమిళనాడు

పిల్లలు భారంగా భావించడంతో..



మాది మంత్రాలయం దగ్గర చిన్నపల్లెటూరు. నాకు ఇద్దరు అబ్బాయిలు. ఒకడు వ్యవసాయం చేస్తుంటే.. చిన్నబ్బాయి అమెరికాలో ఉంటున్నాడు. కూతురుకు పెళ్లి అయ్యింది. పిల్లలు భారంగా భావించడంతో దిక్కులేని స్థితిలో ఇక్కడికి వచ్చాను. – సి.శంకరమ్మ, మంత్రాలయం

వృద్ధులకు అండగా ఉండాలని



పిల్లల ఆదరణ దూరమైన వృద్ధులకు మలిసంధ్యలో అండగా ఉండాలని 2011లో మా మామ చీటి భూమారావు పేరిట వృద్ధాశ్రమం పెట్టాం. ప్రస్తుతం 12 మంది ఉన్నారు. ఇటీవల ప్రభుత్వ వృద్ధాశ్రమాలు కూడా ఏర్పాటు కావడంతో అందరూ అటు వైపు వెళ్తున్నారు. ఉన్నవాళ్లకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. 12 ఏళ్లుగా వృద్ధాశ్రమాన్ని కొనసాగిస్తున్నాం. – రంగినేని మోహన్‌రావు, ట్రస్ట్ అధ్యక్షుడు

పూర్వజన్మ సుకృతం



నా అనే వారు లేని, ఉన్నా.. పట్టెడన్నం పెట్టే పరిస్థితుల్లో లేని కుటుంబాలకు చెందిన వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి భోజన వసతి కల్పించే అవకాశం రావడం నా పూర్వజన్మసుకృతం. నాలో శక్తి ఉన్నంత వరకు అనాథవృద్ధులను చేరదీస్తాను. ఆశ్రయం పొందిన వారు జీవితాన్ని ముగిస్తే వారి అంతిమ సంస్కరం కూడా నేనే నిర్వహిస్తున్నాను. – సీపెల్లి వీరమాధవ్, వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమం

పేదల ఆకలి కదిలించింది



నిరుపేదల ఆకలి తీర్చుకునేందుకు పడుతున్న ఇబ్బందులు నన్ను కదిలించాయి. వృద్ధులపై జాలి, దయ లేకుండా వ్యవహరిస్తున్నారు. నేటి సమాజంలో పెద్దలపై పట్టింపు కొరవడుతోంది. చీదరింపులు, అవమానాలు పెరుగుతున్నాయి. అందరూ ఉండి ఆశ్రమలకు రావడం బాధగా ఉంటుంది. – కౌటం బాబు, శ్రీధర్మశాస్త్ర వృద్ధాశ్రమం నిర్వాహకుడు, గోదావరిఖని

ప్రతీపైసా పేదలకే..

జ్యోతినగర్: ఎన్టీపీసీ విడుదల చేస్తున్న సీఎస్సార్ నిధుల్లో ప్రతీపైసా పేదలకు ఉపయోగపడాలని ఎంపీ వెంకటేశ్ నేత అన్నారు. శనివారం స్థానిక జ్యోతి భవన్‌కు ఎంపీ చేరుకోగా ప్రాజెక్టు సీజీఎం రంజన్ పాండు స్వాగతం పలికారు.

క్రీడలతో క్రమశిక్షణ, ఉత్తమ లక్షణాలు

• కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ గోపి

కరీంనగర్‌స్పోర్ట్స్: సుదీర్ఘ శిక్షణ, లక్ష్య సాధనతోనే క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, తద్వారా ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారని కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం 9వ రాష్ట్ర స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలను పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహిస్తుందని, గతంతో పోలిస్తే ప్రస్తుతం విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు క్రీడల వైపు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు విముఖత చూపేవారని, ప్రస్తుతం సరైన ప్రోత్సాహం అందిస్తూ పిల్లల వెంట వచ్చి ఉత్సాహం నింపుతున్నారని వివరించారు. తన కూతురును కూడా క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్టాండ్లీ జోన్స్ మాట్లాడుతూ, తెలంగాణ అథ్లెటిక్స్ క్రీడాకారులు దేశంలో ఉన్నతంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లా అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ మాట్లాడుతూ, పోటీల్లో విజేతలుగా నిలిచే క్రీడాకారులను హన్మకొండలో జరిగే దక్షిణ భారత అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అథ్లెటిక్ ప్రధాన కార్యదర్శి కడారి రవి, సారంగపాణి, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజవీరు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 5 కిలోమీటర్ల రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలు ప్రదానం చేశారు.



మార్చ్ ఫాస్ట్ చేస్తున్న జిల్లా జట్టు

కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలే..



ధర్మారం(పెద్దపల్లి): కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యలకు నిలయంగా మారిందని, సీఎం కేసీఆర్ పాలనలో వారికి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడంతో సిరుల జిల్లాగా మారిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పత్తిపాక, నర్సింగాపూర్, మల్లాపూర్, బంజేరుపల్లి, కొత్తపల్లి, ధర్మారంలో శనివారం చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం

జూలపల్లి(పెద్దపల్లి): ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అబ్బాపూర్‌లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ మల్లేశం ఉన్నారు.

చట్టాలను వినియోగించుకోవాలి

మంథని: సీనియర్ సిటిజన్లకు అనేక చట్టాలు ఉన్నాయని, కొడుకులు తల్లిదండ్రులను చూసుకొని సమయంలో కోర్టులో దావా వేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి భారతి తెలిపారు. శనివారం స్థానిక కోర్టులో సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. వృద్ధులకు ప్రభుత్వపరంగా వృద్ధాశ్రమాలు ఉంటాయన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్‌రెడ్డి, లోక్ అదాలత్ సభ్యుడు బోట్ల ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి కటకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, న్యాయవాదులు ఆర్ల నాగరాజు, సుభాష్, శశిభూషణ్ కాచే ఉన్నారు.

కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్

గోదావరిఖని: మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు వచ్చే వాహనాలను తమకు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని ఏసీపీ తులా శ్రీనివాస్ శనివారం సూచించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న సెక్రెడ్‌హార్ట్‌స్కూల్, ఫైవింక్లయిన్‌ఏరియాలోని రామాలయం, గోదావరిఖని సింగరేణి ఆస్పత్రి పక్కన ఉన్న సబ్‌స్టేషన్, ఎల్బీనగర్ వీటీసీకి ఎదురుగా ఉన్న సరస్వతీ శిశుమందిర్ వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామన్నారు.

రిటైర్డ్ అధికారికి సన్మానం

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలోని ఆడిట్ డిపార్ట్‌మెంట్‌లో జేఏవోగా పని చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న సుమంత్‌కుమార్‌ను శనివారం సన్మానించారు. జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.

గుర్తింపు ముందు పరిస్థితి కల్పిస్తే వాయిదాకు సిద్ధం

గోదావరిఖని: కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పూర్తిగా రద్దు చేసి గుర్తింపు ఎన్నికల ముందు పరిస్థితి కల్పిస్తే ఎన్నికల వాయిదాకు తాము సిద్ధమేనని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1998 ఎన్నికలకు ముందు పరిస్థితి సింగరేణిలో కల్పించాలని కోరారు. దీని ద్వారా అన్నికార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం, సమస్యలపై యాజమాన్యంతో చర్చించే అవకాశం ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనంతో డిప్యూటీ సీఎల్‌సీ సమావేశానికి రాలేకపోతున్నామని చెప్పిన కార్మిక సంఘాలు.. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌కు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టీబీజీకేఎస్, యాజమాన్యంతో కుమ్మక్కై హెచ్ఎంఎస్ నేత రియాజ్‌అహ్మద్ రాష్ట్రప్రభుత్వానికి చప్రాసీగా పనిచేస్తున్నారని విమర్శించారు. అన్ని సంఘాలను సమానంగా చూస్తామని చెప్పిన యాజమాన్యం.. ఇటీవల జరిగిన మైన్స్ కమిటీ సమావేశంలో ఒక్క టీబీజీకేఎస్‌ను ఎందుకు పిలిచిందని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యం

గోదావరిఖని: రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా ప్రతీఒక్కరు పనిచేయాలని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ సూచించారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్‌లో 88శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. 6.30లక్షల టన్నుల లక్ష్యానికి 5.53లక్షల టన్నుల ఉత్పత్తి సాధించామని అన్నారు. అధికారులు అబ్దుల్‌సలీం, మధుసూదన్ పాల్గొన్నారు.

సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

గోదావరిఖని: కార్మికులు సంఘటితంగా ముందుకు సాగితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఐటీయూసీ జాతీయ కార్యదర్శి జనక్‌ప్రసాద్ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు, ప్రాంతాలకు అతీతంగా కార్మికుల మధ్య సంఘటితం అవసరమన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. నాయకులు పాల్గొన్నారు.

ఆర్జీ–3 లో 88 శాతం ఉత్పత్తి

రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌లో సెప్టెంబర్‌లో 88 శాతం, ఏపీఏలో రికార్డుస్థాయిలో 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఆర్జీ–3 ఏరియాకు నిర్దేశించిన 4.10 లక్షల టన్నులకు 3.59 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామని తెలిపారు. 77శాతం మట్టి వెలికితీశామని, 5.53 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని వివరించారు. ఓసీపీ–2లో గని భవిష్యత్ దృష్ట్యా నిర్వాసితులు సహకరించాలని, పరిహారం విషయంలో సంస్థ తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. ఏపీఏలో నిర్దేశించిన 1.43 లక్షల టన్నులకు 1.41 లక్షల టన్నుల ఉత్పత్తి 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని భవిష్యత్తులో నిర్దేశిత లక్ష్యాన్ని అదిగమిస్తమన్నారు. ఏరియా ఇంజినీర్ పి.ఏలీషా, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, డి.బైద్య, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఐఈ డీజీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ కె.రవీందర్‌రెడ్డి, ఓసీపీ–2 మేనేజర్ రామరావు, డీవైపీఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గణపతికి బైబై

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశా మైదానంలో ఏర్పాటు చేసిన 47 అడుగుల ఎత్తయిన మట్టి వినాయకుని నిమజ్జనం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి



సాక్షి
పెద్దపల్లి

ఆదివారం | 1 | అక్టోబర్ | 2023

వృద్ధాప్యం.. అనుకోవద్దు భారం!



బిడ్డకు దెబ్బతగిలితే కన్నతల్లి తల్లడిల్లుతుంది. పిల్లలు జీవితంలో ఎక్కడ వెనకబడతారోనని తండ్రి అనుక్షణం తపిస్తాడు. తమ కడుపున పుట్టిన వారికోసం సర్వస్వాన్ని అర్పించిన తల్లిదండ్రులకు వృద్ధాప్యం శాపంగా మారుతోంది. జీవిత చరమాంకంలో కన్నబిడ్డలకు భారమై.. అందరూ ఉన్న అనాథలుగా మిగులుతున్నారు. అనాథలకు ఉపయోగపడాల్సిన ఆశ్రమాలు... అందరూ ఉన్న పండుటాకులకు ఆశ్రయమిస్తున్నాయి. అనాథ వృద్ధుల కోసం స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వం కూడా వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు, చట్టాలు అమలు చేస్తోంది. నేడు 'వృద్ధుల దినోత్సవం' సందర్భంగా.. – సాక్షి, కరీంనగర్ డెస్క్ 8లో▸

న్యూస్‌రీల్

పోషణ బాధ్యత పిల్లలదే



గోదావరిఖనిటౌన్: తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారి పిల్లలదేనని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి టి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మార్కండేయకాలనీ మహర్షి డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి, న్యాయవాదులు చందాల శైలజ, వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రఘుపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీపీఎల్ భూములపై స్టే

రామగుండం: అంతర్గాం మండలం పెద్దంపేట, రాయదండి కుర్మకమ్మి భూములను ఇటీవల సర్వేచేశారు. ఇందులో 1,080 ఎకరాల్లో ప్రతిపాదిత బీపీఎల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు 185 ఎకరాలు సేకరించారు. ఈ భూములపై ప్రభుత్వం జోక్యం చేసుకోవద్దని హైకోర్టు శనివారం స్టే విధించింది. 1,080 ఎకరాల్లో రెవెన్యూ అధికారులు సర్వే చేయగా, అందులో 600మంది రైతులకు అసైన్డ్ పట్టాలు జారీచేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే, కుర్మకమ్మి భూముల్లో అంతర్భాగంగా ఉన్న బీపీఎల్ భూములపై ప్రభుత్వం జోక్యం చేసుకోవద్దని, వాటిపై బీపీఎల్ సంస్థకే సర్వాధికారాలు ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది.

కార్మికులకు కాంగ్రెస్ భరోసా



గోదావరిఖని: మున్సిపల్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజ్‌ఠాగూర్ అభయం ఇచ్చారు. గుడ్ మార్నింగ్ గోదావరిఖని కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో మాయమాటలతో మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఆయన వెంట నాయకులు ముస్తాఫా, గట్ల రమేశ్, చుక్కల శ్రీనివాస్, ఉమాసాంబమూర్తి తదితరులు ఉన్నారు.





మంథనిలో ముంపునకుగురైన పొలాలు(ఫైల్)




బసంత్‌నగర్ ఎయిర్‌పోర్టు స్థలం(ఫైల్)

తారకరామా.. గోడు వినుమా..!

- నేడు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన
- ఐటీ, ఇండస్ట్రియల్ పార్కులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- పెండింగ్ సమస్యల పరిష్కారంపై గంపెడాశలు
- సింగరేణి కార్మికులను వెంటాడుతున్న రెండు పేర్ల అంశం
- పరిష్కారానికి నోచుకోని మంథని ముంపు సమస్య

సాక్షి ప్రతినిధి, కరీంనగర్:

ఎన్నికల వేళ అధికార బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేసింది. ఆదివారం జిల్లాలో ఐటీ, ఇండస్ట్రియల్ పార్కులకు శంకుస్థాపనలతోపాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేయనున్నారు. తదనంతరం నిర్వహించే బహిరంగ సభల్లో తమ ప్రభుత్వం ఏం చేసింది? భవిష్యత్‌లో చేయబోయే పనులను వివరిస్తూ ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఏన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నసమస్యలను మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా 'తారకరామా.. మా గోడువినుమా' అంటూ జిల్లావాసులు విన్నవించుకుంటున్నారు.



గోదావరిఖని వద్ద గోదావరిలో జలకాలుష్యం(ఫైల్)

మారుపేర్ల మార్పిడికి మోక్షం ఎప్పుడో..!?

- సింగరేణిలో రెండున్నర దశాబ్దాలుగా మారుపేర్ల మార్పిడి కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీరాంపూర్‌లో నిర్వహించిన బహిరంగసభలో మారుపేర్ల సమస్య పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.
- మారుపేర్ల మార్పిడి అంశంతో సుమారు 500పైగా కారుణ్యనియామక కేసులు, విజిలెన్స్ విభాగంలో పెండింగ్‌లో ఉన్నాయి.
- హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.
- మంత్రి కేటీఆర్ కార్మికక్షేత్రంలో నిర్వహించపోయే సభలో కార్మికులకు శుభవార్త చెబుతారని ఎదురుచూస్తున్నారు.
- అలాగే సింగరేణి ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇచ్చే అవకాశాలున్నాయి.

విమానం ఎగిరేనా..

1980లో కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ అధినేత బీకే బిర్లా వచ్చేందుకు 294 ఎకరాల విస్తీర్ణంలో విమానాశ్రయం నిర్మించారు. 21సీట్ల సామర్థ్యం ఉన్నచిన్న విమానాలు రాకపోకలు సాగించేవి. 2009లో ఈ ఎయిర్‌పోర్టును రామగుండం ఎయిర్‌పోర్టుగా 500 ఎకరాల విస్తీర్ణంతో అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు నడిచినా తర్వాత అవి అటకెక్కాయి. 2016లో ఉడాన్ పథకంలో భాగంగా 2020లో ఎయిర్‌ఫోర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వంతో పలు భౌగోళిక సర్వేలు నిర్వహించింది. దీనిపై మంత్రి కేటీఆర్ కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా ప్రకటన చేయాలని పారిశ్రామికవర్గాలు కోరుతున్నాయి. విమానాశ్రయం ఏర్పాటుతో పర్యాటకంగా, పారిశ్రామికంగా ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశలు మెరుగుపడనున్నాయి.

ముంపు నివారణకు కరకట్ట కట్టేనా..

కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌తో గోదావరి పరీవాహక ప్రాంతంలోని గోదావరిఖని, మంథని పట్టణాలు నీటమునుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ నిర్మాణంతో రామగుండం ప్రాంతానికి ముప్పు ఉందని ల్యాడర్ సర్వేలో తేలటంతో గోదావరి నది ఒడ్డున 8కి.మీ. సుందిళ్ల గ్రామం వరకు కరకట్ట నిర్మించి వదిలేశారు. రామగుండం వరకు మరో 5కి.మీ. మేర కరకట్ట నిర్మించేందుకు రూ.110 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారు. నిధుల మంజూరు కోసం స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్, కేటీఆర్‌ను కలిసినా.. అవి కార్యరూపం దాల్చకపోవడంతో ప్రతిపాదనలకే పరిమితమై ముంపునకు గురయ్యాయి. మంథనిలో గోదావరి, మానేరు, బొక్కలవాగు తీరం వెంట పంట భూములు. ఇళ్లు మునిగి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఏటా 10వేల ఎకరాల్లో పంటలు, 2వేల ఇళ్లు నీట మునుగుతున్నాయి. అలాగే వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో కరకట్ట నిర్మాణానికి నిధుల మంజూరుపై కోటిఆశలతో ఎదురుచూస్తున్నారు.

గోదావరి ఒడ్డే డంపింగ్‌యార్డు

రామగుండం కార్పొరేషన్‌లోని 50 డివిజన్లు, సుమారు 2.50లక్షల జనాభా, 93 చదరపు కి.మీ. విస్తీర్ణంలో ఉంది. రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్తసేకరణ ఉంటుంది. కానీ, చెత్త పోసేందుకు 'డంపింగ్ యార్డు' లేని దుస్థితి. దీంతో బల్దియా చెత్తను తాత్కాలికంగా గోదావరి ఒడ్డుకు తరలిస్తుండటంతో ఆ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. వరదలు రావడంతో చెత్త అంతా నదిలో కొట్టుకుపోయి జలకాలుష్యం ఏర్పడి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మంథనిలో సైతం డంపింగ్‌యార్డ్ లేకపోవడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మండలాలు ఏర్పాటు అయ్యేనా..?

జిల్లాలో కొత్త మండలాలు రావాలనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. పరిపాలనా సౌలభ్యం కోసం వీటిని ఏర్పాటు చేయాలని ఆయా మండలాల సాధన కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు. పెద్దపల్లిలో గర్రెపల్లి, మంథని నియోజకవర్గంలో గుంజపడుగు మండలానికి కావాల్సిన అన్నిఅర్హతలున్నాయి. జిల్లాల పునర్విభజన సమయంలోనే ప్రతిపాదనలు పంపినా ఏర్పడలేదు. ఇప్పటికైనా ఈరెండు మండలాలు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మంత్రి పర్యటన ఇలా..

సాక్షి,పెద్దపల్లి: మంత్రి కేటీఆర్ ఆదివారం రామగుండం నియోజకవర్గంలో రూ.30కోట్లతో ఐటీ టవర్, రూ.60కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్, రూ.100కోట్లతో ఫైలాన్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.134కోట్ల పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం రామగుండం, పెద్దపల్లిలో నిర్వహించే రెండు బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొననున్నారు. ఈసందర్భంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు కోరుకంటి, దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నగరాన్ని గులాబీమయం చేశారు.

- ఉదయం మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నుంచి నేరుగా మంచిర్యాల జిల్లాకు చేరుకోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- మధ్యాహ్నం 2గంటలకు రామగుండం చేరుకొని కార్పొరేషన్ వద్ద ఐటీ పార్క్, అంతర్గాంలో నిర్మించనున్న ఇండస్ట్రియల్ పార్క్, మంత్రి కేటీఆర్ విడుదల చేసిన రూ.100 కోట్ల ఫైలాన్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.
- అనంతరం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 'రామగుండం దశాబ్ది ప్రగతి' సభలో ప్రసంగించనున్నారు.
- అక్కడే అంతర్గాం మండలం పెద్దంపేట రాయదండి గ్రామాల్లోని కుర్మకమ్మి భూములపై హక్కుపత్రాలు అందజేయనున్నారు.
- అనంతరం జిల్లాకేంద్రానికి సాయంత్రం 4గంటలకు చేరుకొని రూ.134కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించనున్నారు.
- జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని ప్రసంగించనున్నారు.
- సాయంత్రం 5.30కు హెలిక్యాప్టర్ ద్వారా బేగంపేటకు బయలు దేరి వెళ్తారు.



ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్



ఏర్పాట్లు పరిశీలిస్తూ..

పెద్దపల్లి బస్ డిపో కావాలి..

జిల్లా కేంద్రంగా, రైల్వే జంక్షన్ ఉన్నా పెద్దపల్లిలో బస్‌డిపో మాత్రం ఏర్పాటు కాలేదు. మూడు దశాబ్దాలుగా ఇక్కడ బస్ డిపో ఏర్పాటుచేయాలని జిల్లాప్రజలు కోరుతున్నా ప్రభుత్వం గానీ, ప్రజాప్రతినిధులు గానీ, చొరవ చూపడం లేదన్న విమర్శలు పెరుగుతున్నాయి. రెండుసార్లు ఇక్కడ బస్‌డిపో ఏర్పాటుకు మంజూరైనా రద్దుచేసి ఒకసారి గోదావరిఖనిలో, మరొకసారి మంథనిలో ఏర్పాటుచేశారు. ఇప్పటికైనా బస్ డిపో ఏర్పాటు చేసి గ్రామాలకు బస్‌సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పెద్దపల్లిరూరల్: ప్రతీఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సఖి కేంద్రం, జిల్లా సపోర్ట్ ఏజెన్సీ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అరుణశ్రీ స్వచ్ఛ తా హీ సేవ, గార్బేజ్ ఫ్రీ ఇండియా పోస్టర్ ఆవిష్కరించారు. ఆదివారం స్వచ్ఛందంగా శ్రమదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, సఖి కేంద్రం నిర్వాహకురాలు స్వప్న, సౌజన్య, శ్రీనివాస్, ఆశ్రిత, శ్వేత పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏపీఏలో డీడీఎంఎస్ పర్యటన



రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌లోని ఏపీఏ గనిని వెస్ట్రన్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) విజయ్‌భాస్కర్ శనివారం సందర్శించారు. పనిస్థలాల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయ్ భాస్కర్ ఇదేగనిలో మెకానికల్ ఇంజినీర్‌గా పని చేశారు. 2022లో డీడీఎంఎస్‌గా ఎంపికయ్యారు. తొలిసారి వచ్చిన ఆయనను జీఎం వెంకటేశ్వర్లు, అధికారులు సన్మానించారు. ప్రాజెక్టు ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, మేనేజర్‌లు జనార్దన్, తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ రమేశ్ పాల్గొన్నారు.

కుర్జుకమ్మి భూములకు పట్టాలు ఇవ్వాలి



రామగుండం: కుర్జుకమ్మి భూములకు అసైన్డ్ కాకుండా నేరుగా పట్టాలు పంపిణీ చేయాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ డిమాండ్ చేశారు. అంతర్గాం ప్రెస్‌భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసే అసైన్డ్ పట్టాలు రైతులకు అత్యవసర పరిస్థితుల్లో పనిచేయవని తెలిపారు. కుర్జుకమ్మి సర్వే చేసిన 120 మంది రైతుల పేర్లను పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ప్రతినిధులు ఉరిమెట్ల రాజలింగం, పెంద్రు హన్మాన్‌రెడ్డి, మడ్డి తిరుపతిగౌడ్, బర్పటి శ్రీనివాస్, వాసాల రవీందర్, గుంట బాపు, మేర్గు కుమార్‌గౌడ్, గొర్రె చందు, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

జనక్ ప్రసాద్‌కు టికెట్ ఇవ్వాలి

జ్యోతినగర్(రామగుండం): రామగుండం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసేందుకు ఐఎన్టీయూసీ నాయకుడు జనక్‌ప్రసాద్‌కు యూనియన్ కోటాలో టికెట్ ఇవ్వాలని యూనియన్ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా కోరారు. మేరకు శనివారం న్యూఢిల్లీలోని ఐఎన్టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యూనియన్ కార్యాచరణ తయారు చేస్తోందని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి తారిఖ్ అన్వర్ పాల్గొన్న సమావేశంలో జనక్ ప్రసాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఐఎన్టీయూసీ నాయకులు హాజరయ్యారు.

జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయండి

మంథని: నియోజకవర్గంలోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎలా గుర్తించారో వివరాలు తెలుపుతూ జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు శనివారం కలెక్టర్‌కు పంపిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, మైనార్టీబంధు లబ్ధిదారుల జాబితాలో అనర్హులను ఎంపికచేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.

వృద్ధాప్యం.. అనుకోవద్దు భారం!

కనిపించిన తల్లిదండ్రులే వృద్ధాప్యంలో పిల్లలకు భారమవుతున్నారు. తమ బుజాలపై మోసిన పిల్లలే పెద్దయ్యాక తల్లిదండ్రులను దూరంగా పెడుతున్నారు. రెక్కలొచ్చిన పక్షుల్లా కన్నవాళ్లను వదిలేసుకుంటున్నారు. అందరూ ఉన్నా అనాథలా మారుతున్న వృద్ధుల్లో చాలా మంది భిక్షాటన చేస్తూ కాలం వెల్లదీస్తుండగా.. మరికొందరు పాడుబడిన భవనాలు, బస్టాపులు, చెట్లకింద, ఆలయాల దగ్గర తలదాచుకుంటున్నారు. ఇలాంటి వారిని వృద్ధాశ్రమాలు చేరదీస్తున్నాయి. ఆకలి తీరుస్తూ.. ఆశ్రయమిస్తున్నాయి. చనిపోతే ఆశ్రమ నిర్వాహకులే కర్మకాండలు పూర్తిచేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం. – సాక్షి, కరీంనగర్ డెస్క్



నేడు వృద్ధుల దినోత్సవం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తొలి కేసు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్లలో 2013లో తొలి కేసు నమోదైంది. చందుర్తి మండలం ఎన్గల్‌కు చెందిన మొహినవ్వ తనను కొడుకు మల్లేశం పట్టించుకోవడం లేదని ఊరిలో పంచాయితీ పెట్టింది. కోపోద్రిక్తుడైన కొడుకు తల్లిపై దాడి చేసి కాలు విరగొట్టాడు. ఈ సంఘటనపై కరీంనగర్ జిల్లా అప్పటి కలెక్టర్ వీరబ్రహ్మయ్య స్పందించి కేసు నమోదు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఇలా మల్లేశంపై ఉమ్మడి జిల్లాలో తొలి కేసు నమోదైంది. అప్పటి సిరిసిల్ల ఆర్డీవో కే.శ్రీనివాస్ తల్లి పోషణకు ప్రతి నెల రూ.1500 ఇవ్వాలని తీర్పునిచ్చారు. తీర్పును ఉల్లంఘిస్తే జైలుశిక్ష అమలయ్యేలా ఆదేశాలు జారీ చేశారు.

భూమి విక్రయానికి తీర్పు

చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన పెరుక నర్సయ్యను ఆయన కొడుకు రాజయ్య పోషించడం లేదని అడిగినందుకు కొడుకు దాడి చేశాడు. ఈ సంఘటనపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. సిరిసిల్ల ఆర్డీవో భిక్షానాయక్ విచారణ చేపట్టి.. నర్సయ్య సంపాదించిన 20 గుంటల భూమి మార్కెట్ ధర ప్రకారం విక్రయించి, ఆ డబ్బులను నర్సయ్య, స్థానిక వీఆర్వో పేరిట బ్యాంక్‌లో జాయింట్ ఖాతా తెరిచి డిపాజిట్ చేసేలా తీర్పునిచ్చారు. ఆ డబ్బుపై వచ్చిన వడ్డీని నర్సయ్యకు వీఆర్వో ప్రతి నెల ఇవ్వాలని ఆదేశించారు.



ఉమ్మడి జిల్లాలో ఆశ్రమాలు.. ఫోన్ నంబర్లు

ఆశ్రమం పేరు	వృద్ధుల సంఖ్య	ఫోన్‌నంబరు
కరీంనగర్‌లో		
వీరబ్రహ్మేంద్ర అనాథాశ్రమం	45	9949914242
వాసవి వృద్ధాశ్రమం	35	7893185545
భవిత వృద్ధాశ్రమం	10	8790395423
స్పందన వృద్ధాశ్రమం	20	9440421366
సాయికృష్ణ ఆశ్రమం	08	8523842420
సిరిసిల్ల		
మండేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమం	18	8790822748
లగిశెట్టి విశ్వనాథం వృద్ధాశ్రమం, తంగళ్లపల్లి	21	9440072172
అమ్మ అనాథ వృద్ధాశ్రమం, ఓబులపూర్	4	9866566926
డే కేర్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట	8	8790822748
మా ఆశ్రమం గంభీరావుపేట	20	9849830698
జగిత్యాల జిల్లా		
శివగాయత్రి ఆశ్రమం	30	95736 10777
శ్రీ గాయత్రి విశ్వకర్మ వృద్ధుల ఆశ్రమం	30	9440070616
పెద్దపల్లి జిల్లా		
శ్రీధర్మశాస్త్ర వృద్ధాశ్రమం		9346503711

• మలిసంధ్యలో కన్నవారిని కాపాడుకోవాలి • నిర్లక్ష్యం చేసిన వారికి తప్పదు శిక్ష • పండుటాకుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

మలిసంధ్యలో వెలుగురేఖ

అందరి మధ్య ఒంటిరి గువ్వలవుతున్న ఎందరో వృద్ధులకు సిరిసిల్ల పట్టణ శివారులోని చీటి భూంరావు వృద్ధాశ్రమం అండగా నిలుస్తోంది. వారి కుటుంబ సభ్యుల నుంచి చిల్లిగవ్వ ఆశించకుండా.. మలిసంధ్యలో దిక్కులు చూసే వారిని అక్కున చేర్చుకుని ఆత్మీయతను పంచుతోంది. సిరిసిల్ల శివారులోని రగుడు వద్ద రంగినేని సుజాత మోహన్‌రావు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్‌లోనే చీటి భూంరావు వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు రంగినేని మోహన్‌రావు వారి మామ చీటి భూంరావు పేరుతో వృద్ధాశ్రమాన్ని 2011లో ప్రారంభించారు. ప్రస్తుతం 17 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు.

సకల వసతులు..

వృద్ధాశ్రమంలో 18 గదులున్నాయి. మహిళలకు, వృద్ధులకు వేరు వేరుగా వసతులు కల్పించారు. భార్యాభర్తలుంటే వారికి ఒక్కచోటే రూంలు కేటాయించారు. నిత్యం పిల్లలతో పాటు రెండు పూటలా భోజనం చేస్తూ.. ఒకరితో ఒకరు కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తారు. చేతనైన వారు ఏదైనా వంటకు సాయం చేస్తూ.. ఉంటారు. ఏడేళ్లుగా చీటి భూంరావు ఆశ్రయంలో చాలా మంది ఆశ్రయం పొందారు. ఆశ్రమంలో ఉన్న వారి నుంచి చిల్లిగవ్వ ఆశించడం లేదు.

వృద్ధులకు అండగా శ్రీధర్మశాస్త్ర

గోదావరిఖనిలో అనాథలు, నిరుపేదలకు శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక అండగా నిలుస్తోంది. వందలాది మంది ఆకలి తీరుస్తోంది. కొటం బాబు 2007లో శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదికను స్థాపించారు. సింగరేణి సంస్థ సహకారంతో గోదావరిఖని తిలక్‌నగర్‌లో 2012లో శ్రీధర్మశాస్త్ర వృద్ధుల సేవా ఆశ్రమాన్ని 30 మంది అనాథ వృద్ధులతో ప్రారంభించారు. ప్రస్తుతం ఇక్కడ 16 మంది వృద్ధులు సేద తీరుతున్నారు.

వయోవృద్ధుల పోషణ చట్టం ఏం చెబుతోంది



వయోవృద్ధుల పోషన సంక్షేమ చట్టం–2007 ప్రకారం తల్లిదండ్రులను ఏ రకంగానైన నిర్లక్ష్యం చేస్తే వారికి మూడు నెలల జైలు, రూ.5వేల జరిమానా విధించే అవకాశం ఉంది. సంతానం లేని వారు తమ ఆస్తులు అనుభవిస్తున్న వారి నుంచి పోషణ ఖర్చులు పొందే హక్కులు కలిగి ఉంటారు. తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేస్తే వారు నేరుగా ఆర్డీవోకు కానీ మీసేవ కేంద్రం ద్వారా కాని ఫిర్యాదు చేయవచ్చు. ప్రిసైడింగ్ అధికారిగా ఆర్డీవో వ్యవహరిస్తారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై సంబంధిత ప్రాంత తహసీల్దార్ క్షేత్రస్థాయిలో విచారణ చేపడతారు. ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ చేస్తారు. న్యాయం జరిగిందని బాధితులు భావిస్తే సమస్య పరిష్కారమవుతుంది. లేదంటే కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విషయంలో బాధితులే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు ఆర్డీవోకు ఫిర్యాదు చేయవచ్చు.

తల్లిదండ్రులను పోషించాల్సిందే..



తల్లిదండ్రులను పిల్లలు పోషించాల్సిందే. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే 2007 వయోవృద్ధుల సంరక్షణచట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం. మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుంటే నోటీసులు ఇచ్చి విచారిస్తాం. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని బట్టి తల్లిదండ్రులకు భత్యం ఇప్పిస్తాం. ఆ చట్టం చాలా కఠినమైంది. కన్నవాళ్లను వారి పిల్లలు బాధ్యతగా పోషించాల్సిందే. – ఎస్.ఆనంద్‌కుమార్, ఆర్డీవో, సిరిసిల్ల

ఒంటరిగా ఉండలేక ఆశ్రమంలో చేరా..



మాది ఇల్లంతకుంట మండలం రేపాక. నా భర్త ఏడాది క్రితం చనిపోయిండు. పనులు చేసుకునేందుకు శరీరం సహకరించ ఊరిలో ఒంటరిగా ఉండలేక ఆశ్రమంలో చేరాను. – రొండ్ల విజయ, ఇల్లంతకుంట

ఎవరూ లేకపోవడంతో ఇక్కడికి వచ్చా..



చాలా రోజుల కింద తమిళనాడు నుంచి ఉపాధి వెతుక్కుంటూ హైదరాబాద్‌కు వచ్చాం. భర్త, నేను ప్రైవేట్ స్కూళ్లలో టీచర్లుగా పనిచేశాం. అనారోగ్యంతో సంవత్సరం క్రితం భర్త చనిపోయాడు. నా ఆరోగ్యం సరిగ్గా లేదు. చూసుకునే వారు ఎవరూ లేకపోవడంతో ఆశ్రమంలో చేరాను. – భారతి, తమిళనాడు

పిల్లలు భారంగా భావించడంతో..



మాది మంత్రాలయం దగ్గర చిన్నపల్లెటూరు. నాకు ఇద్దరు అబ్బాయిలు. ఒకడు వ్యవసాయం చేస్తుంటే.. చిన్నబ్బాయి అమెరికాలో ఉంటున్నాడు. కూతురుకు పెళ్లి అయ్యింది. పిల్లలు భారంగా భావించడంతో దిక్కులేని స్థితిలో ఇక్కడికి వచ్చాను. – సి.శంకరమ్మ, మంత్రాలయం

వృద్ధులకు అండగా ఉండాలని



పిల్లల ఆదరణ దూరమైన వృద్ధులకు మలిసంధ్యలో అండగా ఉండాలని 2011లో మా మామ చీటి భూమారావు పేరిట వృద్ధాశ్రమం పెట్టాం. ప్రస్తుతం 12 మంది ఉన్నారు. ఇటీవల ప్రభుత్వ వృద్ధాశ్రమాలు కూడా ఏర్పాటు కావడంతో అందరూ అటు వైపు వెళ్తున్నారు. ఉన్నవాళ్లకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. 12 ఏళ్లుగా వృద్ధాశ్రమాన్ని కొనసాగిస్తున్నాం. – రంగినేని మోహన్‌రావు, ట్రస్ట్ అధ్యక్షుడు

పూర్వజన్మ సుకృతం



నా అనే వారు లేని, ఉన్నా.. పట్టెడన్నం పెట్టే పరిస్థితుల్లో లేని కుటుంబాలకు చెందిన వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి భోజన వసతి కల్పించే అవకాశం రావడం నా పూర్వజన్మసుకృతం. నాలో శక్తి ఉన్నంత వరకు అనాథవృద్ధులను చేరదీస్తాను. ఆశ్రయం పొందిన వారు జీవితాన్ని ముగిస్తే వారి అంతిమ సంస్కారం కూడా నేనే నిర్వహిస్తున్నాను. – సీపెల్లి వీరమాధవ్, వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమం

పేదల ఆకలి కదిలించింది



నిరుపేదల ఆకలి తీర్చుకునేందుకు పడుతున్న ఇబ్బందులు నన్ను కదిలించాయి. వృద్ధులపై జాలి, దయ లేకుండా వ్యవహరిస్తున్నారు. నేటి సమాజంలో పెద్దలపై పట్టింపు కొరవడుతోంది. చీదరింపులు, అవమానాలు పెరుగుతున్నాయి. అందరూ ఉండి ఆశ్రమలకు రావడం బాధగా ఉంటుంది. – కొటం బాబు, శ్రీధర్మశాస్త్ర వృద్ధాశ్రమం నిర్వాహకుడు, గోదావరిఖని

ప్రతీపైసా పేదలకే..

జ్యోతినగర్: ఎన్టీపీసీ విడుదల చేస్తున్న సీఎస్సార్ నిధుల్లో ప్రతీపైసా పేదలకు ఉపయోగపడాలని ఎంపీ వెంకటేశ్ నేత అన్నారు. శనివారం స్థానిక జ్యోతి భవన్‌కు ఎంపీ చేరుకోగా ప్రాజెక్టు సీజీఎం రంజన్ పాండు స్వాగతం పలికారు.

క్రీడలతో క్రమశిక్షణ, ఉత్తమ లక్షణాలు

• కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ గోపి



మార్చ్ ఫాస్ట్ చేస్తున్న జిల్లా జట్టు

కరీంనగర్‌స్పోర్ట్స్: సుదీర్ఘ శిక్షణ, లక్ష్య సాధనతోనే క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, తద్వారా ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారని కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం 9వ రాష్ట్ర స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలను పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహిస్తుందని, గతంతో పోలిస్తే ప్రస్తుతం విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు క్రీడల వైపు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు విముఖత చూపేవారని, ప్రస్తుతం సరైన ప్రోత్సాహం అందిస్తూ పిల్లల వెంట వచ్చి ఉత్సాహం నింపుతున్నారని వివరించారు. తన కూతురును కూడా క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్టాండ్లీ జోన్స్ మాట్లాడుతూ, తెలంగాణ అథ్లెటిక్స్ క్రీడాకారులు దేశంలో ఉన్నతంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లా అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ మాట్లాడుతూ, పోటీల్లో విజేతలుగా నిలిచే క్రీడాకారులను హన్మకొండలో జరిగే దక్షిణ భారత అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అథ్లెటిక్ ప్రధాన కార్యదర్శి కడారి రవి, సారంగపాణి, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజీవీరు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 5 కిలోమీటర్ల రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలు ప్రదానం చేశారు.

కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలే..



ధర్మారం(పెద్దపల్లి): కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యలకు నిలయంగా మారిందని, సీఎం కేసీఆర్ పాలనలో వారికి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడంతో సిరుల జిల్లాగా మారిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పత్తిపాక, నర్సింగాపూర్, మల్లాపూర్, బంజేరుపల్లి, కొత్తపల్లి, ధర్మారంలో శనివారం చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం

జూలపల్లి(పెద్దపల్లి): ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అబ్బాపూర్‌లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ మల్లేశం ఉన్నారు.

చట్టాలను వినియోగించుకోవాలి

మంథని: సీనియర్ సిటిజన్లకు అనేక చట్టాలు ఉన్నాయని, కొడుకులు తల్లిదండ్రులను చూసుకొని సమయంలో కోర్టులో దావా వేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి భారతి తెలిపారు. శనివారం స్థానిక కోర్టులో సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. వృద్ధులకు ప్రభుత్వపరంగా వృద్ధాశ్రమాలు ఉంటాయన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్‌రెడ్డి, లోక్ అదాలత్ సభ్యుడు బోట్ల ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి కటకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, న్యాయవాదులు ఆర్ల నాగరాజు, సుభాష్, శశిభూషణ్ కాచే ఉన్నారు.

కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్

గోదావరిఖని: మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు వచ్చే వాహనాలను తమకు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని ఏసీపీ తులా శ్రీనివాస్ శనివారం సూచించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న సెక్రెడ్‌హార్ట్‌స్కూల్, ఫైవింక్లయిన్‌ఏరియాలోని రామాలయం, గోదావరిఖని సింగరేణి ఆస్పత్రి పక్కన ఉన్న సబ్‌స్టేషన్, ఎల్బీనగర్ వీటీసీకి ఎదురుగా ఉన్న సరస్వతీ శిశుమందిర్ వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చే శామన్నారు.

రిటైర్డ్ అధికారికి సన్మానం

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలోని ఆడిట్ డిపార్ట్‌మెంట్‌లో జేఏవోగా పని చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న సుమంత్‌కుమార్‌ను శనివారం సన్మానించారు. జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.

గుర్తింపు ముందు పరిస్థితి కల్పిస్తే వాయిదాకు సిద్ధం

గోదావరిఖని: కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పూర్తిగా రద్దు చేసి గుర్తింపు ఎన్నికల ముందు పరిస్థితి కల్పిస్తే ఎన్నికల వాయిదాకు తాము సిద్ధమేనని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1998 ఎన్నికలకు ముందు పరిస్థితి సింగరేణిలో కల్పించాలని కోరారు. దీని ద్వారా అన్నికార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం, సమస్యలపై యాజమాన్యంతో చర్చించే అవకాశం ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనంతో డిప్యూటీ సీఎల్‌సీ సమావేశానికి రాలేకపోతున్నామని చెప్పిన కార్మిక సంఘాలు.. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌కు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టీబీజీకేఎస్, యాజమాన్యంతో కుమ్మక్కై హెచ్ఎంఎస్ నేత రియాజ్‌అహ్మద్ రాష్ట్రప్రభుత్వానికి చప్రాసీగా పనిచేస్తున్నారని విమర్శించారు. అన్ని సంఘాలను సమానంగా చూస్తామని చెప్పిన యాజమాన్యం.. ఇటీవల జరిగిన మైన్స్ కమిటీ సమావేశంలో ఒక్క టీబీజీకేఎస్‌ను ఎందుకు పిలిచిందని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యం

గోదావరిఖని: రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా ప్రతీఒక్కరు పనిచేయాలని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ సూచించారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్‌లో 88శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. 6.30లక్షల టన్నుల లక్ష్యానికి 5.53లక్షల టన్నుల ఉత్పత్తి సాధించామని అన్నారు. అధికారులు అబ్దుల్‌సలీం, మధుసూదన్ పాల్గొన్నారు.

సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

గోదావరిఖని: కార్మికులు సంఘటితంగా ముందుకు సాగితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఐటీయూసీ జాతీయ కార్యదర్శి జనక్‌ప్రసాద్ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు, ప్రాంతాలకు అతీతంగా కార్మికుల మధ్య సంఘటితం అవసరమన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. నాయకులు పాల్గొన్నారు.

ఆర్జీ–3 లో 88 శాతం ఉత్పత్తి

రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌లో సెప్టెంబర్‌లో 88 శాతం, ఏపీఏలో రికార్డుస్థాయిలో 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఆర్జీ–3 ఏరియాకు నిర్దేశించిన 4.10 లక్షల టన్నులకు 3.59 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామని తెలిపారు. 77శాతం మట్టి వెలికితీశామని, 5.53 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని వివరించారు. ఓసీపీ–2లో గని భవిష్యత్ దృష్ట్యా నిర్వాసితులు సహకరించాలని, పరిహారం విషయంలో సంస్థ తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. ఏపీఏలో నిర్దేశించిన 1.43 లక్షల టన్నులకు 1.41 లక్షల టన్నుల ఉత్పత్తి 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని భవిష్యత్తులో నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమిస్తమన్నారు. ఏరియా ఇంజినీర్ పి.ఏలీషా, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, డి.బైద్య, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఐఈ డీజీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ కె.రవీందర్‌రెడ్డి, ఓసీపీ–2 మేనేజర్ రామరావు, డీవైపీఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గణపతికి బైబై



పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశా మైదానంలో ఏర్పాటు చేసిన 47 అడుగుల ఎత్తయిన మట్టి వినాయకుని నిమజ్జనం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి